


తెలుగు దినపత్రిక
వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 99 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శుక్రవారం- 06 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

## భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు



- శ్రీలంకలో జరిగిన యుద్ధ నౌక దాడిపై స్పందించిన రాహుల్ గాంధీ
- భారత్ పొరుగునే ఇరాన్ నౌకను ముంచేసినా మోదీ మాట్లాడరా?

ఢిల్లి : పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమెరికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు.


## రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం
# నీతీశ్ కుమార్ నామినేషన్

- ఇక పెద్దల సభకు వెళ్లనున్న బిహార్ సీఎం నీతీశ్
- రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా



ఢిల్లి : బిహార్ సీఎంగా సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్ ఇక పెద్దల సభకు వెళ్లనున్నారు. ఈ మేరకు రాజ్యసభ అభ్యర్థిగా గురువారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఆయనతో పాటు ఎన్ డీఏ అభ్యర్థులు ఉపేంద్ర కుశ్వాహ, బీజేపీ చీఫ్ నితిన్ నబీన్ కూడా నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో త్వరలోనే నీతీశ్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేయనున్నారు. త్వరలో బిహార్‌లో ఏర్పడబోయే నూతన ప్రభుత్వానికి తన సహకారం ఉంటుందని నీతీశ్ కుమార్ అంతకుముందు ఎక్స్‌లో పోస్టు చేశారు. శాసనసభ, శాసనమండలితో పాటు పార్లమెంటు ఉభయ సభల్లోనూ సభ్యుడిగా ఉండాలనేది తన ఆకాంక్ష అని అందులో రాసుకొచ్చారు. అదేవిధంగా రెండు దశాబ్దాలుగా తనను నమ్మి మద్దతు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. వారి మద్దతు వల్లే త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. రాజ్యసభ ఎంపీగా తన ప్రయాణాన్ని ప్రారంభించాలని, మిగతా..2లో

## సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు
# యుద్ధాలకు ముగింపు పలకాలి




- సైనిక చర్యలతో సమస్యలకు పరిష్కారం రాదన్న ప్రధాని
- శాంతి, సంభాషణ, రాజనీతికే భారత్ ప్రాధాన్యం
- ఫిన్లాండ్‌తో డిజిటల్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యం

ఢిల్లి : ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, భద్రతా ఉద్రిక్తతల నేపథ్యంలో శాంతి, సంభాషణల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయని, సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారమని అన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్ లో గురువారం ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ తో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి దశలో ఉంది. ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయి. చట్టపరమైన వ్యవస్థ, సంభాషణ, రాజనీతిపై భారత్, ఫిన్లాండ్ నమ్మకం ఉంచుతున్నాయి" అని తెలిపారు.

**పరస్పర గౌరవం ద్వారా సమస్యలను!**

ఏ సమస్యకూ సైనిక ఘర్షణలతో పరిష్కారం రాదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధమైనా, పశ్చిమాసియా మిగతా..2లో

## తెలంగాణలో భానుడి భగభగ... ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు



- పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు
- వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన

హైదరాబాద్: తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలో అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## గోదావరి పుష్కరాల కోసం
# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ



- గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు
- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి
- 2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు
- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. మిగతా..2లో


## విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

- బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్
- ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్
- సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్



హైదరాబాద్ : విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ రూ.16 వేల కోట్లతోనే ఆ పనులు చేయవచ్చని అన్నారు. మూసీ సుందరీకరణ పనులను తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని అన్నారు. మిగతా..2లో

## మార్చి 17న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



- ఈ నెల 19న ఉగాది పర్వదినం
- ఉగాదిని పురస్కరించుకుని ఈ నెల 17న ఆలయ శుద్ధి కార్యక్రమం
- 17న బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలు రద్దు

తిరుపతి : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో త్వరలో జరగబోయే 'ఉగాది ఆస్థానం' వేడుకలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 19న తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని నిర్వహించే ఈ ప్రత్యేక పర్వదినం కోసం ఆలయాన్ని శుద్ధి చేసేందుకు మార్చి 17న (మంగళవారం) 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం' కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు వైకుంఠ ఏకాదశి వంటి ప్రధాన పండుగలకు మిగతా..2లో

## ముగిసిన రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ



కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

హైదరాబాద్, మార్చి 05: కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సింఘ్వీ.. మూడు సెట్‌ల నామినేషన్లు దాఖలు చేయగా.. వేం నరేందర్ రెడ్డి నాలుగు సెట్‌లు, ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి.. ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మిగతా..2లో

## వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులిచ్చేందుకు తగిన సమయం రావాలి




- అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో సభాపతి అయ్యన్నపాత్రుడు చిట్‌చాట్
- ప్రజా సమస్యల పరిష్కారానికే ఎమ్మెల్యేలుగా ఎన్నుకుంటారు
- అలాంటి వేదికైన అసెంబ్లీకి గైర్హాజరు సబబు కాదని వెల్లడి

అమరావతి : అసెంబ్లీలో అందరూ ఉంటేనే మసాలా ఉంటుందని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

## ఇద్దరి కంటే ఎక్కువ మంది
# పిల్లల్ని కంటే రూ.25 వేలు

- పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై శాసనసభలో సీఎం చంద్రబాబు ప్రకటన
- 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏడాదికి 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారని 1.5 శాతంగా సంతానోత్పత్తి రేటు ఉందని వెల్లడి



అమరావతి : జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. లేకపోతే భవిష్యత్తులో చాలా సమస్యలు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. 1.5 ఉన్న టీఎఫ్ఆర్‌ను 2.1కు తీసుకెళ్లటం మన లక్ష్యమని వెల్లడించారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలోనే రూ.25 వేలు ఇస్తామని ఈ నగదు పురస్కారం గేం ఛేంజర్ కానుందని భావిస్తున్నామని అన్నారు. జనాభా నిర్వహణపై ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో చర్చలు జరపాలని ఆ చర్చల తర్వాత పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందిస్తామని సీఎం వెల్లడించారు. ఏప్రిల్ 1 నుంచి కొత్త పాలసీని అమలు చేస్తామని, పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా ఏపీ నిలుస్తుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇద్దరి కంటే ఎక్కువ ఉంటే ఎన్నికల్లో పోటీకి అర్హత లేదనే చట్టం రద్దు చేశామని, ఇద్దరి కంటే తక్కువ మంది పిల్లలు ఉంటే పోటీకి అనర్హుల్ని చేయాల్సి వస్తుందేమోనని వ్యాఖ్యానించారు. పాపులేషన్ కంట్రోల్ నుంచి పాపులేషన్ కేర్ దిశగా వెళ్తున్నామని చెప్పారు. మిగతా..2లో

## వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం
# ఆవేదన కలిగిస్తోంది'

**ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్**

- కొట్టేసిన చెట్లను మళ్లీ తిరిగి నాటేలా పాలసీని రూపొందిస్తామన్న పవన్ కళ్యాణ్
- సామాజిక బాధ్యత కింద పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతామని హామీ



అమరావతి : రాష్ట్రంలో 3 వేల గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.15,485 కోట్లు, గ్రామీణాభివృద్ధిశాఖ రూ.11,217 కోట్లు,

## మొదటి పేజి తరువాయి

## వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది'

అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలకు రూ.713 కోట్లు బడ్జెట్ గ్రాంట్ల కోసం అసెంబ్లీలో పవన్ కల్యాణ్ ప్రతిపాదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేశ్ మాట్లాడారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, అటవీశాఖల్లో పవన్ కల్యాణ్ తీసుకొచ్చిన మార్పులు, జరుగుతున్న అభివృద్ధి గురించి వారి వివరించారు. కొన్ని సూచనలు చేశారు. రీ లొకేషన్ కోసం ప్రత్యేక పాలసీ: ఆ తర్వాత రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ వందేళ్లకు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కలిగిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రహదారుల విస్తరణ కోసం వందేళ్లకు పైగా వయసున్న వృక్షాలు తొలగించాల్సి రావటం తనను బాధిస్తుందన్నారు. అందుకే వాటిని సురక్షితంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రత్యేక పాలసీ తీసుకు రానున్నట్లు వెల్లడించారు. 'వందేళ్లకు పైబడిన చెట్లు కొట్టేయడం ఆవేదన కలిగిస్తోంది' – ప్రత్యేక పాలసీ తీసుకొస్తామన్న పవన్ వందల ఏళ్ల వయసున్న చెట్లను తొలగించడం నాకు కూడా చాలా బాధగా అనిపిస్తుంది. రోడ్డు పునరుద్ధరణలో అటువంటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు చేపడతాం. గౌరవ సభ్యులు ప్రస్తావించిన జిల్లా పరిషత్ ల ఏర్పాటు వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేస్తాం. అలాగే మొక్కలకు జియో టాగ్ లు పెట్టే ఏర్పాటు చేస్తున్నాం. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ దిశగా తీసుకునే చర్యల గురించి పూర్తి వివరాలు మీకు తెలియజేస్తాం. '

**పవన్ కల్యాణ్, ఉపముఖ్యమంత్రి**

వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి: నెలరోజుల్లోనే దీనిపై సానుకూల నిర్ణయం వెలువడుతుందన్నారు. స్థానిక ఎన్నికల లోపే కొత్త జిల్లాల్లో జిల్లా పరిషత్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపైన కూడా దృష్టి పెడతామని అన్నారు. జియో ట్యాగింగ్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు.

## మార్చి 17న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

ముందు వచ్చే మంగళవారాల్లో ఈ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించడం టీటీడీలో అనాదిగా వస్తున్న ఆచారం. ఈ నేపథ్యంలో మార్చి 17న వీఐపీ బ్రేక్ దర్శనాలు, అష్టదళ పాదపద్మారాధన సేవలను టీటీడీ రద్దు చేసింది. దీని కారణంగా మార్చి 16న ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా మిగిలిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనాల కోసం సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఉగాది పర్వదినం సందర్భంగా కూడా ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా సాధారణ వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. కావున మార్చి 18న సిఫార్సు లేఖలు సమర్పించే అవకాశం ఉండదు.

## వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులిచ్చేందుకు

# తగిన సమయం రావాలి

వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల కోసమే ఎమ్మెల్యేలుగా ఎన్నుకోబడతారని అలాంటిది ప్రజా సమస్యల పరిష్కార వేదిక అయిన అసెంబ్లీకి గైర్హాజరు సబబు కాదని తెలిపారు. అసెంబ్లీలోని తన ఛాంబర్ లో మీడియాతో స్పీకర్ అయ్యన్న చిట్ చాట్ నిర్వహించారు. వైఎస్సార్సీపీలో జగన్ మినహా ఎమ్మెల్యేలు అంతా జీతాలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. వైఎస్సార్సీపీ సభ్యులకు నోటీసులు ఇవ్వాలంటే అందుకు తగ్గ సమయం రావాలని తెలిపారు. అనర్హత వేటు అంశం ఆంధ్రప్రదేశ్ లో సక్సెస్ అయితే దేశమంతా సక్సెస్ అవుతుందని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే హాజరుగా పరిగణించాలనే నిబంధన ఎక్కడ ఉందో నెంబర్-1 స్టూడెంట్ అనే చెప్పుకునే వారు చూపించాలని నిలదీశారు. గవర్నర్ ప్రసంగం రోజు అసెంబ్లీకి వస్తే అది హాజరుగా పరిగణించబడదని అన్నారు. అడ్డగోలు వాదనలు చేసే వారిని ఏమనాలని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రిగా దక్కాల్సిన అన్ని గౌరవ మర్యాదలు జగన్ కు లభిస్తున్నాయని స్పష్టం చేశారు. జగన్ తండ్రి రాజశేఖర్ రెడ్డి పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలందరితో సరదాగా ఉండేవారని తెలిపారు. విశాఖలో రామానాయుడు స్టూడియో ప్రారంభానికి సీఎంగా వచ్చిన వైఎస్సార్ ప్రతిపక్ష ఎమ్మెల్యే అయిన తనను స్టేజీపైకి ఆహ్వానించారని గుర్తు చేసారు. ప్రోటోకాల్ పాటించలేదని అక్కడే కలెక్టర్ ను మందలించారని స్పీకర్ తెలిపారు. అప్పట్లో ప్రజా సమస్యలపై అధికార-ప్రతిపక్ష సభ్యులు సభలో పోరాడినా, బయట స్నేహంగా ఉండేవారని కానీ రాను రాను ఆ సంస్కృతి పోయి విరోధుల్లా తయారవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి అంటే పెద్దల సభగా పెద్ద ఆలోచనలు ఉన్నవారితో ఉండేది కానీ పెద్ద ఆలోచనలు లేని వారు ఆ సభలో ఉంటే ఎలా ఉంటుందో ఇప్పుడు చూస్తున్నామని అన్నారు. చెట్లను కొట్టేయడం ఆవేదన కల్గిస్తోంది: రోడ్ల విస్తరణ సమయంలో అడ్డంగా ఉన్నాయంటూ 100 ఏళ్లు పైబడిన చెట్లను కొట్టేయడం ఆవేదన కల్గిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా ప్రస్తావించారు. వృక్షాలను కొట్టేయకుండా వేరే దగ్గర వాటిని మళ్లీ నాటితే చిగురిస్తాయని ఈ విధంగా తన నియోజకవర్గంలో చేశామని తన అనుభవాన్ని పంచుకున్నారు. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రోడ్డుపై కొట్టేసిన చెట్లను తిరిగి నాటేలా ఒక పాలసీని రూపొందిస్తామని చెప్పారు.

## తెలంగాణలో భానుడి భగభగ...

## ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

## గోదావరి పుష్కరాల కోసం

# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది. 2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు. పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## విధ్వంసం చేయకుండానే

## మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు

పైగా ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తామని అన్నారు. హామీల అమలు కోసమే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారని అన్నారు. ఈ రెండున్నరేళ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటిని నిర్మించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు.

## ముగిసిన రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ




దీనికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాజ్యసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం ముగిసింది. 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థి సాయి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఈ నామినేషన్లను ఎన్నికల అధికారి పరిశీలించనున్నారు. ఎమ్మెల్యేల సంతకాలు లేని ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించనున్నారు. దాంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థులు నిలవనున్నారు. వీరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బరిలో నిలపలేదు. దీంతో వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. గతంలో తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన అభిషేక్ మను సింఘ్వీ పదవి కాలం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ ఆయనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం మరోసారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించింది. ఇక తెలంగాణ నుంచి మరో రాజ్యసభ స్థానానికి తీవ్ర పోటీ నెలకొంది. కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు, సూపర్ సీనియర్లు దాదాపు 16 మంది పోటీ పడ్డారు. ఆ జాబితాలోని ఎవరికి ఈ రాజ్యసభ స్థానం దక్కుతుందంటూ తీవ్ర ఉత్కంఠ సైతం నెలకొంది. అందుకోసం బుధవారం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. పార్టీ అగ్రనేతలతో వరుస భేటీలు అయ్యారు. చివరకు వేం నరేందర్ రెడ్డి పేరు ఖరారు

# ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే రూ.25 వేలు

## మొదటి పేజి తరువాయి

మాతృత్వ, శక్తి, నైపుణ్య, క్షేమ, సంజీవని అనే 5 అంశాలు తీసుకున్నామని అలానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు 75 శాతం నుంచి 50 శాతానికి తగ్గించాలని చెప్పారు. 90 లక్షల మంది జంటల్లో 11 లక్షల మంది ఇన్‌ఫెర్టిలిటీ సమస్యతో ఉన్నారని, 11 లక్షల మంది సంతాన సాఫల్యానికి ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని చెప్పారు. ఆరోగ్య సంరక్షణపై శిక్షణ: టీనేజ్ ప్రెగ్నెన్సీ 8.80 శాతం ఉందని దీన్ని 3 శాతానికి తగ్గించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. పనిచేసే మహిళల కోసం వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్, పిల్లలకు బేబీ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, ఇంక భార్య మూడో కాన్పు ఉంటే భర్తకు 2 నెలలు సెలవు ఇస్తామని వెల్లడించారు. మహిళతో పాటు భర్త కూడా పిల్లల సంరక్షణ బాధ్యతలు చూడాలని చెప్పారు. 60 ఏళ్లు దాటిన వారు కూడా పని చేసుకునే అవకాశాలు కల్పిస్తామని అన్నారు. రిటైర్ కాబోయే 50 వేల మంది ఉద్యోగులను గుర్తించి ఆరోగ్య సంరక్షణపై శిక్షణ ఇస్తామని తద్వారా వారు రిటైరైన తర్వాత కూడా ఏదైనా పని చేసి సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. చైల్డ్ కేర్ విభాగాన్ని విస్తరిస్తున్నామని 10 వేల మంది సర్టిఫైడ్ కేర్ టేకర్స్‌ని సిద్ధం చేస్తామని సీఎం వెల్లడించారు. ఇప్పటి వరకూ కుటుంబ నియంత్రణకు ప్రాధాన్యం ఇచ్చామని ఇకనుంచి పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఇప్పుడు డ్రాఫ్ట్ పాలసీ రూపొందిస్తున్నామని, నెల రోజుల పాటు చర్చ తర్వాత తుదిరూపు ఇస్తామని వివరించారు. సంతానోత్పత్తి రేటు 2.1 ఉంటే సుస్థిర ప్రగతి ఉంటుందని అలానే దీనికంటే ఎక్కువగా ఉంటే జనాభా కొంత పెరుగుతుందని తెలిపారు. జపాన్‌లో 1.2, సౌత్ కొరియాలో 0.7 టీఎఫ్ఆర్ మాత్రమే ఉందని దీనివల్ల జనాభా తగ్గి మానవ వనరులు తగ్గిపోతాయని వెల్లడించారు. 1997లో ఏపీ పాపులేషన్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. మన వద్ద 1992లో టీఎఫ్ఆర్ 3 ఉండగా ఇప్పుడు 1.5కు వచ్చిందని తమిళనాడులో 1.4 శాతం, కేరళలో 1.6, బిహార్‌లో 3 శాతం ఉందని



తెలిపారు. "మనం జోక్యం చేసుకోకుంటే టీఎఫ్ఆర్ వేగంగా తగ్గుతుంది. ఏడాదికి 6.70లక్షల మంది పిల్లలు ఏపీలో పుడుతున్నారు. 57 శాతం మంది ఒక్కరితో ఆపివేస్తున్నారు. 32శాతం మంది ఇద్దరిని కంటున్నారు. 9 శాతం మాత్రమే ఇద్దరి కంటే ఎక్కువ మందిని కంటున్నారు. 60 ఏళ్లు దాటిన వారు 10 శాతం ఉన్నారు. 2047కు ఇది 23 శాతానికి చేరుతుంది. మనవద్ద పనిచేసే మహిళలు తక్కువగా ఉన్నారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏడాదికి 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారు. 2047 నాటికి రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలో 1.5 శాతంగా సంతానోత్పత్తి రేటు ఉంది. దేశంలో కంటే రాష్ట్రంలో వృద్ధాప్యం ఎక్కువగా ఉంది.

# సమస్యలకు సైనిక చర్యలు పరిష్కారం కాదు- యుద్ధాలకు ముగింపు పలకాలి

## మొదటి పేజి తరువాయి

సంక్షోభమైనా వీలైనంత త్వరగా ముగియాలని, శాంతి నెలకొల్పే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ తెలిపారు. అంతర్జాతీయ చట్టాలు, పరస్పర గౌరవం, శాంతియుత జీవనం ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని సూచించారు ప్రధాని.

### సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని!

అదే సమయంలో భారత్ ఫిన్లాండ్ ద్వైపాక్షిక సంబంధాలను కొత్త దశకు తీసుకెళ్తున్నట్టు వెల్లడించారు మోదీ. డిజిటలైజేషన్, సస్టైనబిలిటీ రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 6జీ టెలికాం, క్లీన్ ఎనర్జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో కలిసి పనిచేయనున్నట్టు తెలిపారు. ఆ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సహకారానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

### గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలంటూ!

వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక మార్పిడి పెరగడానికి తాజా ఒప్పందాలు దోహదపడతాయని ప్రధాని పేర్కొన్నారు. ఫిన్లాండ్ కంపెనీలు భారత అభివృద్ధిలో ఇప్పటికే కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా నోకియా మొబైల్ ఫోన్లు, టెలికాం నెట్‌వర్క్‌లు కోట్లాది భారతీయులను అనుసంధానించాయని చెప్పారు. అదేవిధంగా ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్‌ల సహకారంతో చెనాబ్ నది పై ప్రపంచంలోనే ఎత్తైన



రైల్వే వంతెన నిర్మించామని వివరించారు. అసోంలోని నుమాలిగఢ్ లో బాంబూ నుంచి బయోఎథనాల్ తయారు చేసే అతిపెద్ద రిఫైనరీని కూడా రెండు దేశాల భాగస్వామ్యంతో నిర్మించామని తెలిపారు. ఇవి గ్రీన్ టెక్నాలజీ రంగంలో సహకారానికి నిదర్శనాలని చెప్పారు.

### దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏడాది వరల్డ్ సర్క్యులర్ ఎకానమీ ఫోరమ్‌ను భారత్‌లో ఫిన్లాండ్‌తో కలిసి నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దీని ద్వారా సస్టైనబిలిటీపై కొత్త ఆలోచనలు, పెట్టుబడులు ఆకర్షించవచ్చని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవాలంటే గ్లోబల్ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని కూడా ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిర్మూలించేందుకు దేశాలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

### ఐరాసలో భారత్ తు స్థానం అత్యంత అవసరం!

ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యవస్థ మార్పు దశలో ఉందని, గ్లోబల్ సౌత్ దేశాలు భవిష్యత్ దిశను నిర్ణయిస్తాయని తెలిపారు. భారత్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలంటూ బహిరంగ మద్దతు ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు స్థానం అత్యంత అవసరమని అన్నారు.

### వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యంగా!

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం చాలా కాలంగా సాగుతోందని, శాశ్వత శాంతి ఐక్యరాజ్యసమితి సూత్రాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే భారత్ యూరోపియన్ యూనియన్ సంబంధాలు మరింత బలోపేతం కావాలని, వాణిజ్యాన్ని రెట్టింపు చేయడం లక్ష్యమని తెలిపారు. ఫిన్లాండ్‌లో భారతీయుల సంఖ్య పెరుగుతుండటం రెండు దేశాల మధ్య ప్రజల సంబంధాలను బలోపేతం చేస్తోందని స్టబ్ చెప్పారు. ముఖ్యంగా హెల్సింకి, ఎస్పో ప్రాంతాల్లో వేలాది భారతీయులు నివసిస్తున్నారని వెల్లడించారు. ఇక స్టబ్ ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్‌లో పాల్గొన్న విషయాన్ని ప్రస్తావిస్తూ మోదీ సరదాగా స్పందించారు. "మీలా ఉత్సాహవంతుడైన నాయకుడితో కలిసి ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే ట్రయాథ్లాన్‌ను భారత్‌ఫిన్లాండ్ సంబంధాల్లో సాధిస్తాం" అని అన్నారు. ఏదేమైనా ప్రపంచంలో పెరుగుతున్న యుద్ధ వాతావరణంలో శాంతి, సంభాషణ, రాజనీతిని ప్రాధాన్యం ఇస్తూ భారత్ తన వైఖరిని స్పష్టంగా ప్రకటించింది.

# రాజ్యసభ అభ్యర్థిగా బిహార్ సీఎం నీతీశ్ కుమార్ నామినేషన్

## మొదటి పేజి తరువాయి

అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా, బిహార్ తో తన బంధం కొనసాగుతోందని చెప్పారు. అదేవిధంగా భవిష్యత్తులోనూ బిహార్ అభివృద్ధికి కృషి చేస్తానని నీతీశ్ క్స్ లో రాసుకొచ్చారు. అమిత్ షా హాజరు నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరయ్యారు. తొలుత పట్నాకు చేరుకున్న ఆయన పార్టీ చీఫ్ నితిన్ నబీన్ ను కలిశారు. ఆ తర్వాత నీతీశ్ కుమార్ అధికారిక నివాసానికి వెళ్లి ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలను అమిత్ షా ప్రశంసించారు. బిహార్ అభివృద్ధికి నీతీశ్ చేసిన కృషిని షా గుర్తుచేశారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ చేసిన సేవలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణ అధ్యాయంగా నిలుస్తాయని కొనియాడారు. అదేవిధంగా ప్రధాని మోదీ నాయకత్వంలో గత 11 సంవత్సరాలు బిహార్ పురోగతికి నీతీశ్ గణనీయమైన కృషి చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని రకాల పథకాలు రాష్ట్ర ప్రజలకు చేరేలా నీతీశ్ కుమార్ కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి రాజ్యసభ సభ్యుడిగా మళ్లీ దిల్లీకి తిరిగి రావడాన్ని ఎన్‌డీఏ తరఫున స్వాగతిస్తున్నామని అమిత్ షా పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా నీతీశ్ చేసిన సేవలు బిహార్ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని, అలాగే గౌరవిస్తారని షా పేర్కొన్నారు.

### కాంగ్రెస్ , ఆర్ జేడీ తీవ్ర విమర్శలు

మరోవైపు, నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్ జేడీ నేత తేజస్వీ యాదవ్ బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ రాజకీయంగా నీతీశ్ కుమార్‌ను 'హైజాక్' చేసిందని ఆరోపించారు. నీతీశ్ ను సీఎం పదవి నుంచి తొలగించడానికి బీజేపీ సుముఖంగా ఉందని గతంలో చేసిన వాదనలను పునరుద్ఘాటించారు. ప్రస్తుతం అదే జరిగిందన్నారు. "మేం ముందునుంచే చెప్పాం. నీతీశ్ ఆరు నెలలకంటే ఎక్కువ కాలం ఆ పదవిలో ఉండరని. అంతేకాదు, బీజేపీ ఎవరితో పొత్తు పెట్టుకున్న వారిని నాశనం చేసిన చరిత్ర ఉంది. ఓబీసీలు, దళితులు, గిరిజన వర్గాలకు అనుకూలంగా నిలిచే



నాయకత్వాన్ని బీజేపీ కోరుకోవడం లేదు. ఏదేమైనా మేం చెప్పిందే ఇప్పుడు నిజమవుతోంది. నీతీశ్ కుమార్‌ను కేంద్ర రాజకీయాలకు పంపడం బిహార్ ప్రజల ఆశయాలకు విరుద్ధం" అని తేజస్వీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, నీతీశ్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా తీవ్రంగా స్పందించారు. "బిహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చెప్పిందే ఇప్పుడు నిజమైంది. నీతీశ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు జరిగిన భారీ ద్రోహం" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో రాసుకొచ్చారు.

# భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు

## మొదటి పేజి తరువాయి

ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరఫున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చారని మండిపడ్డారు. ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్పటిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు. భారత ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని అమెరికా హత్య చేసిన



ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమెరికా, ఇరాన్ సహా 18 దేశాల యుద్ధనౌకలు పాల్గొన్నాయన్నారు. విశాఖపట్నం నుంచి స్వదేశానికి తిరిగి వెళ్తున్న ఇరాన్ యుద్ధ నౌకను మార్చి 4న శ్రీలంక సమీపంలో అమెరికా ముంచేయడాన్ని జైరామ్ రమేశ్ ఖండించారు. దీనిపై ఇప్పటిదాకా భారత్ ఎలాంటి అధికారిక ప్రకటనను విడుదల చేయకపోవడం దారుణమన్నారు.

### 'భారత్ ఆహ్వానించకపోతే ఇరాన్ నౌక వచ్చేదే కాదుట'

భారత ప్రభుత్వం ఆహ్వానం మేరకే ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌక మిలన్ 2026 సైనిక విన్యాసాలకు వచ్చిందని మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి కన్వల్ సిబ్బల్ తెలిపారు. 'ఆ నౌకను అమెరికా అన్యాయంగా ముంచేసిన ఘటనపై స్పందించాల్సిన బాధ్యత భారత్‌పై ఉంటుంది. ఇలాంటి సున్నితమైన అంశాన్ని భారత్ విస్మరించడం సరికాదు. భారత్ ఆహ్వానించకుంటే, ఆ యుద్ధనౌక విశాఖపట్నానికి వచ్చేదే కాదు. మనమే ఆ నౌకకు ఆతిథ్యం ఇచ్చాం. సైనిక విన్యాసాల్లో పాల్గొనడానికి వచ్చినందుకు ఆ నౌకలోని ఇరాన్ సైనికులు ఆయుధాలు, ఆత్మరక్షణ సాధనాలను తీసుకొని రాలేదు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

# భారత్ పోర్టులు అమెరికా వాడుతోందంటూ దుష్ప్రచారం- అవాస్తవాలని విదేశాంగ శాఖ స్పష్టం

ఇరాన్‌పై దాడులకు భారత పోర్టులను అమెరికా వాడుతోందని దుష్ప్రచారం- భారత పోర్టులను అమెరికా వాడుతోందని ఆ దేశ ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ వెల్లడి- అవన్నీ అవాస్తవాలను స్పష్టం చేసిన భారత విదేశాంగ శాఖ

ఇరాన్‌పై దాడులు చేయడానికి అమెరికా తమ నౌకాశ్రయాలను వాడుకుంటోందంటూ వస్తున్న వార్తలను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికాకు చెందిన వన్ అమెరికా న్యూస్ నెట్‌వర్క్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమెరికా ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీటుగా స్పందించింది. ఆ ఇంటర్వ్యూలో డగ్లస్ మాక్‌గ్రెగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయమని, తమ హార్బర్లన్నీ నాశనమయ్యాయని తాము ఇప్పుడు భారత్, భారతీయ నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఇది ఏమాత్రం ఆదర్శప్రాయం కాదని పేర్కొన్నారు.

అవన్నీ అవాస్తవాలను స్పష్టం చేసిన భారత విదేశాంగ శాఖ

మరోవైపు దీనిపై భారత విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ ఖాతా ఎక్స్ వేదికగా స్పందించింది. ఈ వాదనలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన, కల్పిత వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని నెటిజన్లను హెచ్చరించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల పట్ల భారత్ ఇప్పటికే తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచవద్దని, పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని పక్షాలను కోరింది. హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై దాడి జరిగిన వేళ ఈ అసత్య ప్రచారం బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో 86 ఏళ్ల సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులతో దాడులు చేసింది. మంగళవారం రాత్రి హిందూ మహాసముద్రంలో అమెరికా జలాంతర్గామి ప్రయోగించిన టార్పెడో దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయి 80 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లో స్నేహపూర్వక పర్యటనలో భాగంగా విశాఖపట్నం వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా నౌక ఈ దాడికి గురైంది. అయితే, శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన ఐరిస్ డెనాను ముంచేసినట్లు అమెరికా ఆ తర్వాత ప్రకటించింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా జలాంతర్గామి ఒక ఉపరితల నౌకపై దాడి చేయడం ఇదే తొలిసారి. గల్ఫ్‌లో జరగాల్సిన యుద్ధం శ్రీలంక తీరానికి సమీపంలోకి రావడం భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి ప్రాంతీయ దేశాల భద్రతకు ముప్పు అని, ఈ జాతీయ భద్రతాంశంపై దక్షిణాసియా దేశాలన్నీ కలిసి చర్చించాల్సిన అవసరం ఉందని శ్రీలంక ఎంపీ ఒకరు అభిప్రాయపడ్డారు.

### అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక

అటు హిందూ మహా సముద్రంలో తమ యుద్ధనౌకను ముంచివేసిన అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరిక చేసింది. తమ యుద్ధ నౌక ఐరిస్ డెనాపై దాడికి అమెరికా విచారం చెందక తప్పదని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి అన్నారు. ఇరాన్ తీరానికి 2వేల మైళ్ల దూరం ఉన్న సముద్రంలో అమెరికా దారుణానికి ఒడిగట్టిందని ఎక్స్ పోస్టులో ఆరోపించారు. 130మంది నావికులు, భారత నేవీకి చెందిన అతిథులతో ప్రయాణిస్తున్న

## తాడూర్ పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నాగర్ కర్నూల్ మండలం మార్చి05 (వార్త నిర్మియం )

నాగర్ కర్నూలు జిల్లా బాదావత్ సంతోష్ తాడూర్ పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ తాడూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనవైద్య సేవలపై సమగ్ర పరిశీలన రోగులకు నాణ్యమైన చికిత్స అందించాలంటూ సిబ్బందికి ఆదేశాలుఔట్‌పేషెంట్ విభాగంలో రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్చికిత్స విధానం, ఔషధాల లభ్యతపై ఆరారక్త నమూనా పరీక్షల విభాగం పరిశీలనరోజువారీ పరీక్షల సంఖ్య, ఫలితాల జారీపై వివరాల సేకరణపరీక్షలలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచనప్రసూతి విభాగం, ఇంజెక్షన్ గది, ఔషధ నిల్వ గది తనిఖీరోగుల రికార్డులు, హాజరు రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్ల పరిశీలనఅవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశంప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనప్రతి రోగికి సమయానికి వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టసిబ్బంది సమయపాలన, బాధ్యతాయుత విధుల నిర్వహణపై దృష్టిగ్రామీణ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం అసలు ఉండకూడదని హెచ్చరిక కలెక్టర్ వెంట వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరపున రెండోసారి రాజ్యసభకు

### - ఎన్నికవుతున్న అభిషేక్ మను సింగ్వి



నాగర్ కర్నూల్ మండలం మార్చి05 (వార్త నిర్భయం )తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ మల్లు రవి మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా దేశ ప్రజల కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

## ఏదుల ఎర్రగట్టు పై నవగ్రహా పూర్ణ ప్రతిష్ట

### - పందెం సుఖేందర్ రెడ్డి పూజ సామాగ్రి 1,20,000 పివి లక్ష్మీకాంతచార్యులు కుఅందజేత



ఏదుల మండలం 05( వార్త నిర్భయం)

ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పందెం సుఖేందర్రెడ్డి కాంగ్రెస్ నాయకుడు ఇలాంటి దాతలు అభివృద్ధి పనులు ఆర్థిక సాయం ముందంజలో ఉండాలని నేను ఉన్నానని కలిసికట్టుగా అందరూ ముందుకు రావాలని భక్తులకు కమిటీ యొక్క మనవి ఎర్రగట్టు దేవాలయంపై నవగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమానికి పూజా సామాగ్రికాయి పందెం అలివేల సుఖేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు పూజా సామాగ్రిపై 1,20,000 ఇవ్వడం జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆ ఎర్రగడ్డ ఆంజనేయస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ ఇట్లు ఆలయ కమిటీ సభ్యులు

### నోటిసుల పేరుతో పోలీసులు వేదింపులు ఆపాలి

### 67 రోజులు నుంచి శాంతియుతంగా తెలిపిన నిరసన



ఏదుల మండలం మార్చి05( వార్త నిర్భయం)ఏదుల మండల కేంద్రంలో జరుగుతున్న నిరసనగొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేకిస్తూ 67 రోజుల నుంచి శాంతి యుతంగా నిరసన చేస్తూన్న అఖిలపక్ష నాయకులకు పోలీసులు నోటిసులు తీసుకోవాలి అని రాత్రి పగలు ఇండ్ల చుట్టూ తిరుగుతూ వేదింపులకు గురిచేయడం సరి అయినది కాదు అని పోలీసుల ఓవరాక్షను ఖండిస్తున్నామని ప్రకటన రూపం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దోడ్ల రాములు, రమేష్ యాదవ్, సునీల్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ శేషయ్య ఆఖిల పక్షనాయకులు మహమూద్, పానుగంటి విజయ్ మోహన్ వార్డు సభ్యులు స్వామి,కిష్ట రాజు,బత్తుల మల్లయ్య, గోవిందు, నాయకులు సుబ్బారెడ్డి, బంగారయ్య, రమేష్,నీతిష్, దర్గయ్య, జాన్, ఎల్లస్వామి తదితరులు తెలిపారు.

### అంధుల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వంగవీటి రామారావు



సూర్యాపేట బ్యూరో మార్చి 4 వార్త నిర్భయం

సూర్యాపేట: అంధుల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వంగవీటి రామారావు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో అంధుల గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ గ్రంథాలయంలో అంధులు బ్రెయిలీ లిపితో చదువుకునేందుకు సుమారు 50మందికి సరి పోయే విధంగా స్పీకర్లు, రెండు కంప్యూటర్లు, రామాయణం, భాగవతం,5-10 తరగతుల పుస్తకాలు కాకుండా ఇంకా ఇతర పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో స్థానంలో మన సూర్యాపేటలో అంధుల గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడంతో సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి బి బాలమ్మ, అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యాంసుందర్ రెడ్డి, శ్రవణ్, సిబ్బంది సృజన, భవాని, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికాఇజ్రాయిల్ దాడులను వెంటనే ఆపాలి!

**కా,,తోట జీవన్న, జిల్లా కార్యదర్శి,**

**సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్,**

కురుపాం ఫిబ్రవరి 05 (వార్త నిర్భయం)

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ అమానుష దాడులను తీవ్రంగా ఖండిస్తూన్నామని, వెంటనే దాడులు ఆపి శాంతిని నెలకొల్పాపాలని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి తోట జీవన్న ఒక ప్రకటనలో తెలిపారు. కురుపాం మండల తాహిసీల్దార్ కార్యాలయం ఆవరణలో పార్టీ జిల్లా నాయుకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, యుద్ధ రాజకీయాలు ప్రపంచ శాంతికి ప్రమాద కరమని, దేశాల స్వావలంబనపై దాడులు అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద శక్తుల చర్యలు ప్రపంచాన్ని అస్థిరత వైపు నెడుతున్నాయని, ప్రధాన మంత్రి మోడీ ఇజ్రాయిల్ కు మద్దతుదారుగా వున్నారని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. 2015 జూలై 14న ఆస్ట్రియాలోని వియన్నాలో కుదిరిన ఇరాన్ అణు ఒప్పందం నుంచి 2018లో ట్రంప్ అధ్యక్షుడుగా వున్నప్పుడు వైదొలిగాడని, అప్పటి నుంచి ఇరాన్ లోని ఆయిల్ నిక్షేపాలపై కన్ను వేసి, ఇప్పుడు ఈ మారణకాండకు పాల్పడ్డాడని తోట జీవన్న అన్నారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ యుద్ధం వల్ల మన దేశం పై కూడా ప్రభావం పడుతుందని, పెట్రోల్ ధరలు పెరుగుతాయని శ్ అన్నారు. చిన్న దేశాలపై దాడులు మానవ హక్కులకు విరుద్ధమని పేర్కొంటూ అంతర్జాతీయ సంఘీ భావంతో శాంతి ఉద్యమాలను బలపరచాలని సూచిం చారు. ప్రస్తుత యుద్ధానికి రాజకీయ ఆధిపత్య పోటీలు, వ్యూహాత్మక ప్రయోజనాలే కారణమని విశ్లేషిస్తూ కార్మిక వర్గం యుద్ధ వ్యతిరేకంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రపంచాన్ని యుద్ధ భూమిగా మార్చే విధానాలను భారత ప్రజలు ఖండిస్తున్నారని పేర్కొని శాంతి, స్నేహబంధాలు, అంతర్జాతీయ సహకారమే శాశ్వత పరిష్కారమన్నారు. యుద్ధం సాధారణ ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ




తక్షణ కాల్పుల విరమణ ప్రకటించి చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో అమెరికా తన స్వార్ధ ప్రయోజనాల కోసమే తలదూర్చి, తనకు అనుకూలంగా లేని ఆయా దేశాల అధినేతల్ని ఎత్తుకెళ్ళడమో, చంపడమో చేస్తుంది తప్ప అక్కడి ప్రజల మీద ప్రేమతో కాదని అన్నారు, ఈ కార్యక్రమం లో సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రమణ మూర్తి, బొత్స మోహన్ రావు, పాడి చిరంజీవి, మండంగి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

బోధన్ మార్చ్ 5 వార్త:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బోధన్ పట్టణంలోని విజేత, ఉషోదయ,విద్యా వికాస్ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యా లను పరిశీలించడంతో పాటు సీసీ కెమెరాల నిఘాను పర్యవేక్షించారు. గణితం-1బి, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో మాల్ ప్రాక్టీస్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోనికి అనుమతిం చాలని, ముఖ్యంగా బాలికల తనిఖీ కోసం ఏఎన్ఎంల (ఆశీవీ) సహకారం తీసుకోవాలని సూచించారు. నిబంధనల అమలులో లోపాలున్న కేంద్రాల అధికారులపై అసహనం వ్యక్తం చేస్తూ, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని డీఐఈఓ రవికుమార్ కు దిశానిర్దేశం చేశారు.



## మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ,

రేవల్లి, ఫిబ్రవరి 5 (వార్త నిర్భయం):

రేవల్లి మండలం పరిది కేశంపేట గ్రామంలో మహిళా సంఘం కోసం నిర్మించబోయే భవనానికి గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంలో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయించారు.భవనం నిర్మాణ ప్రారం భానికి సంబంధించి గురువారం గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్ .మహిళలు సంప్రదాయంగా ముగ్గుపోసి పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం మంజూరు చేయించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కేశంపేట గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే భవనం ఏర్పడటం వల్ల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఇతర సామాజిక కార్యకలాపాలు సులభంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి సురేష్ గౌడ్, ఉపసర్పంచ్ బంకల కాశయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్. అరవింద్ కుమార్, ఏపీఎం విష్ణు, వార్డు సభ్యులు బోయ అనసూయ, బంకల శివకుమార్, గంధం అలివేల, పలస వెంకటయ్య గౌడ్, బంకల నరసింహ్మ, ఎర్మల నాగిరెడ్డి,



పూడూరు నాగ శేషయ్య, కపిల వేణు, బంకల రామస్వామి ఆశా వర్కర్లు, బంకల పెద్ద వెంకటయ్యతో పాటు మహిళా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఖరీదైన ఇసుక ధర.

**అధికారుల నిర్లక్ష్యం ఇసుక డంపులే సాక్ష్యం.**

**సామాన్యులకు1000 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించాలి.**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్**

వనపర్తి ప్రతినిధి మార్చి 05 (వార్త నిర్భయం)

గ్రామాల్లో నిత్యం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా.. సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...వివిధ గ్రామాలలో నిత్యం పగలు,రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని పేర్కొంటున్నారు.ఇసుక రవాణాను నియంత్రించి, వాల్టా చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే ఇసుక అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు మండలంలో బాహటంగా వినిపిస్తున్నాయని కోరారు.సామాన్య ప్రజలకు ఇసుక అందరిని ద్రాక్షగా మారిందని, సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఒక ట్రాక్టర్ ఇసుక 1000 రూపాయలకే అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇసుక ఇప్పుడు బంగారమైపోతోందని, అక్రమంగా 5వేలు నుంచి 6వేల వరకు బ్లాక్ మార్కెట్ గా కృత్రిమంగా సృష్టించి, సామాన్యులకు భారంగా అక్రమార్కుల పాలిట వరంగా మారిందని ఆరోపించారు.సామాన్యులకు ఇసుకను సులభంగా, తక్కువ ధరకే అందుబాటులో ఉండాలని తెలిపారు.ఇసుక ధరలు అమాంతం పెరగడం సామాన్యులకు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలలకు పెద్ద భారంగా మారిందని కోరారు. ఇప్పటికైనా మండలంలో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## వికసిత్ భారత్ మన అందరి లక్ష్యం

### విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం

భారత్ ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మారాలి మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్ వెంకటరమణారెడ్డి వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ జాతీయ సేవ పథకం కోఆర్డినేటర్ ఆర్ వెంకటనారాయణ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని 163 ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల లో క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు అలవారు తాయని అన్నారు. యువతతోనే భారతదేశం అభివృద్ధి ఆధార పడి ఉందని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచ నైపుణ్యాల దేశంగా మారనుందని ప్రపంచానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా ఎదగాలని ఆకాంక్షించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ హుస్సేన్ ప్రోత్సాహంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి , నాగార్జున, ఎస్వీ డిగ్రీ కళాశాలలను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.102 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు విద్యార్థులను వికసిత్ భారత్ కార్యక్రమానికి ఎంపిక చేశామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి వెంక టేశులు, కళాశాల వైస్ చైర్మన్ కే . రాజేం దర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి ఎస్ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవాణి ,దూరదర్శన్ జిల్లా స్టాపర్ జె అశోక్ ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ఎస్ఆర్ కోఆర్డినేటర్లు మధుసూదన్, సృజన, ఎఐసి కోఆర్డినేటర్ కవిత, రజిత, నలిని ,మాధవి పాల్గొన్నారు.



## ఎక్సైజ్ వేలం పాట ద్వారా సర్కార్ ఖజానాకు 7 లక్షల 39,860



సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం పట్టుబడిన 24 వాహనాలకు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్ లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో, డిస్టిక్ ట్రాన్స్ స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ స్టీవెన్ సన్ ఆధ్వర్యంలో వేలంపాట జరిగింది. ఈ వేలం లో 24 వాహనాలకు నాలుగు లక్షల 69,80 నిర్ణయించింది. అయితే వేలం ద్వారా 7,39,860 లు (82% అదనంగా) ప్రభుత్వ ఖజానాకు ఆదాయం చేకూరింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాలు సమర్పించిన భక్తులు



సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం శ్రీ లక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి దేవాలయంలో గురువారం భక్తులు బోనాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాలు పొంగళ్లతో కూడిన బోనాలు సమర్పించారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆ తల్లిని ప్రత్యేకంగా ప్రార్థించానని అన్నారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య అనుగ్రహం ప్రతి ఇంట్లో వెల్లివిరియాలని అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎంకటి శేఖర్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు పందిరి మల్లేష్, కనుక వెంకన్న, కనుకు రేణుక, కోడిదల శ్రీనివాస్ రెడ్డి, మద్దేబోయిన శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల సాకారం

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత




దేవరకద్ర మార్చ్ 5 వార్త నిర్భయం : – కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల సహకారం అవుతుందని దేవర్కద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత అన్నారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి కౌకుంట్ల మండల కేంద్రంలోని రాజమూరీ బాలేశ్వరి– ఆంజనేయులు ఇందిరమ్మ గృహప్రవేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత హాజరై, ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశం చేసి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల సర్పంచ్ నరేష్ కుమార్, మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్ లు, ఆంజనేయులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.

## సోదర భావంతో కలిసి ఉంటాం బ్యాంక్ శ్రీనువాసూలు.





దేవరకద్ర మార్చ్ 5 వార్త నిర్భయం : – పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన బ్యాంక్ ఎరుకలి శ్రీనివాసులు. రంజాన్ నెలలో ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ఉపవాసం ముగించుకునే సమయంలో ముస్లింలతో కలిసి, ఇఫ్తార్ లో పాల్గొని సోదరా భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రజలు ఐక్యతతో పండుగలను జరుపుకోవాలని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు బ్యాంక్ శ్రీనివాసులుకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు షబ్బీర్ అలీ, ఒలియుద్దీన్, అమీర్ జానీ, ఎండి రఫీ, కరీం పాషా, నజీర్, ఎండి ఇంతియాజ్, రియాజ్, రహమాన్, ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సోను సూద్ స్ఫూర్తి తోనే సోనూసూద్ ఫౌండేషన్ ఏర్పాటు

**రక్తదానం చేస్తాం ప్రాణాలు కాపాడుతాం**

**సోనూసూద్ ఫౌండేషన్ నిర్వాహకులకు అండగా నిలుస్తా**

**సినీ నటుడు సోను సూద్**





దేవరకద్ర మార్చ్ 5 వార్త నిర్భయం : – సోను సూద్ వృత్తిపరంగా నటుడు, ప్రవృత్తి పరంగా సమాజ సేవకుడు. కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో సోనూసూద్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదే సమయంలో సోనుసూద్ ని స్ఫూర్తిగా తీసుకొని ఎటువంటి సమయంలో అయినా మేమున్నామని భరోసాని ఇస్తూ సోను సూద్ ఫౌండేషన్ ఏర్పాటుచేసి సోను సూద్ పేరుతో మా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నాము. రక్తం దొరకక ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకూడదని ఈ సోను సూద్ ఫౌండేషన్ ప్రారంభించి, ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలు నిలబడుతాయని అందరికీ అవగాహన కల్పిస్తూ ఎంతోమంది యువతి, యువకుల ద్వారా సరైన సమయంలో రక్తదానం చేపించి ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. రోడ్ల పైన మతిస్థిమితం లేని వ్యక్తులకి ఎంతో మందికి కటింగ్ స్నానం చేపించి కొత్త బట్టలు ఏపించడం జరిగిందన్నరు. అనేక సందర్భంలో అన్నదాన కార్యక్రమంలు చేయడంతో పాటుగా గవర్నమెంట్ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశామన్నారు. కరోనా లాక్డౌన్ సమయంలో కరోనా అనే మహమ్మారి సోకి ఎంతో మంది చనిపోయారు. ఆ సమయంలో సొంత కుటుంబ సభ్యులు కూడా ముందుకు రాలేకపోయారు. అటువంటి పరిస్థితుల్లో సోనూ సూద్ ఫౌండేషన్ ముందుకు వచ్చి చనిపోయిన వారికి వారి కుల సంప్రదాయాల ప్రకారం సొంత ఖర్చులతో అంత్యక్రియలు చేయడం జరిగింది అన్నారు. ఇలాంటి మరి ఎన్నో సేవ కార్యక్రమాలు చెయ్యడానికి ఎల్లప్పుడు మా సోనూ సూద్ ఫౌండేషన్ సభ్యులమందరము కృషి చేస్తూనే ఉంటాము. గత ఆరు సంవత్సరాల నుంచి ఆ మహానుభావుని కలవాలన్న ఎన్నో రోజుల కలను నిజం చేసినటువంటి టీ.పి.సి.సీ జనరల్ సెక్రెటరీ ఏపీ. మిథున్ రెడ్డికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సోనుసూద్ మాట్లాడుతూ ఇకనుంచి మీకు అన్నివేళలా నేను సహాయ సౌకర్యాలు అందిస్తానని ఫౌండేషన్ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సోనుసూద్ ఫౌండేషన్ ఫౌండర్ సొనుసూద్ శివ, వాయిస్ ప్రెసిడెంట్ సి. మనోహర్ సమాజసేవక్. జనరల్ సెక్రెటరీ. గుమ్మడాల కిషోర్ గౌడ్. జాయింట్ సెక్రెటరీ. అబ్దుల్ ముబారక్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు ఆట, పాటలు నేర్పించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలి

**ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**






సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం

విద్యతోపాటు ఆట,పాటలు నేర్పించి తల్లిదండ్రుల మన్ననలు పొందాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం హాల్ లో ఏర్పాటు చేసిన వైష్ణవి స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇష్టపడే చదువునే ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలలో రాణించి మంచి మార్కులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ యాజమాన్యం యాద కిరణ్ స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,నామ అరుణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది,పోలగాని బాలు గౌడ్, రాపర్తి శ్రీనివాస్, మద్దెబోయిన శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, వివిధ స్కూల్లో కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, హరి,శ్రీనివాస్, సతీష్,వనీల్ కుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్





సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్లజగదీశ్ రెడ్డి తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48 వ వార్డులో బిఆర్ఎస్ నాయకుడు ఎస్.కె పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిమ్ సోదరులకు ఇఫ్తార్ విందు వేడుకకు హాజరై, పలు కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసి మాట్లాడారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలు పలించాలనీ, ముస్లిం సోదరులందరిపై అల్లా దీవెనలు ఉండాలన్నారు. అన్ని మతాలకు సమ ప్రాధాన్యత కల్పించిన ఘనత కేసిఆర్ దే అన్నారు. ఆయా మతాల ప్రధాన పండుగలకు ప్రేమ విందుల ఏర్పాటు చేసిన ఘనతే ఆయనకే దక్కిందన్నారు. ఐక్యతతో అన్ని పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నామని తెలిపారు. అదే స్ఫూర్తితో రంజాన్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిషప్ దుర్గం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు

**తెలంగాణా క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు**






సూర్యాపేట బ్యూరో మార్చి 5 వార్త నిర్భయం

గురువారం 05 మార్చి : శాంతినగర్, సూర్యాపేట బిషప్ దుర్గం ప్రభాకర్ నివాసంలో బేతెస్థ ఫౌండేషన్ మ్యానేజింగ్ ట్రస్టీ శ్రీమతి దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ తన భర్త పుట్టినరోజు సందర్భంగా కార్ బహుమతి గా ఇచ్చి కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టినారు. అనంతరం పలువురు పాస్టర్స్ కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో ప్రత్యేక ప్రార్ధనలు చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్వాయి అజయ్ మాట్లాడుతూ బిషప్ దుర్గం ప్రభాకర్ సామాజిక సేవా రంగంలో వర్గ, వర్ణ , కుల, మత, బేధం లేకుండా అందరిని కలుపుకొని పోయే గొప్ప మనసున్నా వ్యక్తి అనీ,నిగర్వి నిడారంబరుడు మృదుస్వభావి మంచి మనసున్న మహారాజు సేవలో గుణవంతుడు దానంలో ధనవంతుడు ప్రతినిత్యం ప్రజా సేవలో నడుస్తున్న ప్రజా సేవకుడు నిత్యం పలు రకాల స్వచ్ఛంద కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సేవ చేస్తున్న సేవా తత్పరులు నిరుపేద కుటుంబం నుంచి వచ్చి ప్రజల మనిషిగా ప్రజాసేవకై తన జీవితాన్ని అర్పితం చేస్తూ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు బేతెస్థ మినిస్ట్రీస్ లో పలు ప్రార్ధన సంఘాలు స్థాపించి, తోటి పాస్టర్స్ పేద ప్రజలను ఆత్మీయంగా బలపరుస్తున్నడని, ఇప్పటికే రెండు సార్లు సామాజిక సేవలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డు పొందుకున్నారని, ఇంకా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాలు లో బిషప్ సమర్పణ కుమార్, పాస్టర్ ఏసురత్నం, చింత సుధాకర్, చింత మనిషే,రెవ. పంది మార్క్,కొమ్ము హోసన్నా, యడవెల్లి యేసుపాదం తదితరులు పాల్గొన్నారు